క్లుప్తంగా

ఆలయాలకు విరాళం



అడ్డాకుల: మండలంలోని కందూర్‌కు చెందిన పుప్పాల వెంకట్రాములుగౌడ్ కుమారుడు, ప్రవాస భారతీయుడు పుప్పాల మల్లికార్జున్‌గౌడ్ ఆలయాల అభివృద్ధికి రూ.2లక్షల విరాళం అందజేశారు. రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గర్భాలయ ముఖ ద్వారం ఇత్తడి తొడుగు చేయించడానికి గురువారం ఆలయం వద్ద చైర్మన్ రమేష్‌గౌడ్‌కు రూ.లక్ష చెక్కును అందజేశారు. అదేవిధంగా గ్రామంలో బంగారమ్మ ఆలయానికి మరో రూ.లక్ష చెక్కును అందజేశారు. కందూర్ గ్రామానికి చెందిన మరో దాత, మైహోం సివిల్ ఇంజినీర్ లక్ష్మీనారాయణగౌడ్ బంగారమ్మ ఆలయానికి రూ.50వేల నగదును విరాళంగా అందజేశారు. దాతలను ఆలయాల నిర్వాహకులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, ఈఓ రామేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గంలో పలువురికి నియామకాలు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా స్పోర్ట్స్ కరాటే దూ అసోసియేషన్ కార్యవర్గంలో పలువురికి కరాటే మాస్టర్లకు నియమకాలు చేసినట్లు ఉమ్మడి జిల్లా టోర్నమెంట్ కమిషన్ చైర్మన్ జి.కృష్ణయ్య, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ తెలిపారు. కోశాధికారిగా తాజుద్దీన్, ప్రధాన సలహాదారుడిగా ఇలియాజ్ బిన్ సిద్ధిక్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ అశ్వాక్, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మణ్‌కుమార్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్‌కే మోసీన్‌లను నియామకం చేసినట్లు తెలిపారు. త్వరలో మండల కరాటే కార్యవర్గాలను ఎన్నుకుంటామని తెలిపారు.

జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ

నవాబుపేట: దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడుగా మండలానికి చెందిన కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జానద్వీ ఈ మేరకు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగత్‌ప్రకాష్, కుర్మన్న ఉన్నారు.

కాలనీ కమిటీ ఏకగ్రీవం

జడ్చర్ల: బాదేపల్లిలో శ్రీ సత్యనారాయణ స్వామి కాలనీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్వామి వారి ఆలయంలో జరిగిన సమావేశంలో కాలనీ వాసులు తమ కాలనీకి శ్రీ సత్యనారాయణ స్వామి కాలనీగా నామకరణం చేసుకుని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, అధ్యక్షుడిగా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్, కోశాదికారిగా నవ్య నాయక్ తదితరులను ఎన్నుకున్నారు.

టోల్‌ప్లాజా ధరల పెంపు సరికాదు

కోయిల్‌కొండ: సామాన్య ప్రజానీకం నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గురువారం అర్ధరాత్రి నుంచి టోల్‌ప్లాజా రేట్లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవేలపై టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి భారం మోపుతుందని అన్నారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్, కరెంట్ బిల్లులు, నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడు కొనలేని స్థితికి తీసుకురావచ్చన్నారు.

కరాటే మాస్టర్‌కు సన్మానం

జడ్చర్ల టౌన్: మహబూబ్‌నగర్ జిల్లా స్పోర్ట్స్ కరాటే దూ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అశ్వాక్‌ను గురువారం స్థానిక మాజీ ఎమ్మెల్యే ఎం.చంద్రశేఖర్ సత్కరించారు. కార్యక్రమంలో జీకే మాస్టర్ బూడోకాన్ కరాటే క్లబ్ మాస్టర్లు కృష్ణయ్య, ఇలియాస్ సిద్దిఖీ, నాయకులు వెంకటయ్య, మినాజ్, కృష్ణ, కరాటే శ్రీను పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బాలానగర్: క్రీడలతో ఆరోగ్యంతో పాటు పేరు ప్రఖ్యాతలు వస్తాయని పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రతాప్ అన్నారు. మండలంలోని బోడజానంపేట్‌లో ఉమ్మడి బోడజానంపేట్ గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మూడు రోజులుగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పెంటారెడ్డి, రాజేందర్ ఠాకూర్, జగదీశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, యాదయ్య, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏబీవీపీ పీయూ నూతన కమిటీ ఎంపిక

మహబూబ్‌నగర ఎడ్యుకేషన్: ఏబీవీపీ పాలమూరు యూనివర్సిటీ నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణు ప్రకటించారు. అధ్యక్షుడిగా శోభన్‌రాథోడ్, కార్యదర్శిగా ఆంజనేయులు, మహిళా ఇన్‌చార్జ్‌గా మౌనికను ఎంపిక చేశారు.



పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి



జడ్చర్లలో పూజలు చేస్తున్న మహిళలు



శేషాద్రినగర్‌లో సీతారామ కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బెక్కరి రాంరెడ్డి తదితరులు



జడ్చర్లలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు మల్లురవి, ఎర్ర శేఖర్ తదితరులు



మూసాపేటలో..



కుర్వపల్లిలో పూజలు చేస్తున్న నాయకులు



చిన్నచింతకుంట మండలం దాసర్‌పల్లిలో..



అడ్డాకులలో..

కమనీయం.. రాములోరి కల్యాణం

సాక్షి, నెట్‌వర్క్: శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ ఘట్టాలతో ఆలయాలు, పరిసర ప్రాంతాలు పులకించిపోయాయి. అర్చకులు, వేదపండితులు సీతారాముల వివాహాన్ని వైభవోపేతంగా చేపట్టగా, ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో మునిగి తేలారు. అనంతరం భక్తులకు రామనవమి ప్రత్యేకమైన పానకం, వడపప్పును పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో వేడుకలను నిర్వహించారు. శ్రీనివాసకాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే తదితర ఆయయాల్లో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. మహమ్మదాబాద్ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. గాధిర్యాల్ రామానంద ఆశ్రమం వద్ద ఎద్దుల బండ్లతో శకటోత్సవం నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి తదితరులు ప్ర త్యేక పూజలు చేశారు. గండేడ్ మండలంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

- జడ్చర్ల మండలంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేడుకలకు జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు చంద్రశేఖర్, మల్లురవి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నవాబుపేట మండలంలో ఊరూర సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. రాజాపూర్ మండల కేంద్రంతో పాటు తిర్మలాపూర్, మల్లేపల్లి, రాయపల్లి, చెన్నవెల్లి తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. మిడ్జిల్ మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించి అన్నదానం చేశారు. బాలానగర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీతారామ కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు.
- దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సీతారాముల కల్యాణం నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రసిద్ధి చెందిన కన్యకా పరమేశ్వరి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పచ్చని పందిర్లను వేసి రాములోరి కల్యాణాన్ని కనుల పండువగా చేపట్టారు. భూత్పూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. చిన్నచింతకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. చిన్నచింతకుంట, ముచ్చింతల, దాసర్‌పల్లి, తిర్మలాపూరం, అల్లీపురం, పర్దీపురం గ్రామాల్లో సీతారాముల ఆలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద ఉత్సవ విగ్రహాలకు పట్టువస్త్రాలను సమర్పించి వేద మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం నిర్వహించారు.



జిల్లా కేంద్రంలోని రాంమందిర్‌లో హారతి ఇస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



షాషాబ్‌గుట్ట తండా ఆంజనేయస్వామి ఆలయంలో మాంగళ్యాన్ని చూపిస్తున్న పూజారి



గండేడ్ మండలం వెన్నాచేడ్ రామాలయంలో..



నమస్కరిస్తున్న యువతి



తూర్పుకమాన్‌లోని రామాలయంలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు



మిడ్జిల్‌లో..



నవాబుపేట మండలం కారుకొండలో..



మద్దిగట్లలో..



మహమ్మదాబాద్ మండలం గాధిర్యాల్‌లో రామాలయం ఆవరణలో శకటోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



బాలానగర్ మండలం మోతీఘణపూర్‌లో..



వర్షగిరి వీరాంజనేయస్వామి ఆలయంలో..



పాత మొల్గరలో..



రాజాపూర్ మండలం తిర్మలాపూర్‌లో..



జిల్లా కేంద్రంలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు



సెల్ఫీ తీసుకుంటున్న యువతి





నమస్కరిస్తున్న చిన్నారులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

అడ్డాకుల: కోయిలకొండ మండలం వింజమూరులో అంబేడ్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలోని ఆదర్శ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్‌ఐ విజయకుమార్‌ను కేవీపీఎస్ ఆధ్వర్యంలో యువకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాల్సిన తరుణంలో ఆయన విగ్రహాలను ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, కాశీం, దశరథరాజు, సుదర్శన్, ప్రసాద్, రాజేందర్, మనోహర్, రమేష్, టోని, ప్రశాంత్, జీవ తదితరులు ఉన్నారు.




ఫిర్యాదు అందజేస్తున్న యువకులు

కోయిల్‌కొండ: మండలంలోని వింజామూర్‌లో గుర్తు తెలియని దుండగులు అంబేడ్కర్ విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పటించడం దుర్మార్గమని బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం మూలమల్ల జట్టు విజేతగా నిలిచింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో బుధవారం రాత్రి వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం కంచిరావుపల్లి, మూలమల్ల జట్టు ఫైనల్ మ్యాచ్‌లో తలపడగా, మూలమళ్ల జట్టు విజేతగా నిలిచింది. మరికల్, నాగర్‌కర్నూల్ జట్లు మూడు, నాలుగో స్థానాల్లో నిలిచాయి. విజేతలకు సూర్యప్రకాష్ బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

నాలుగో బహుమతి పల్లె బాలవర్ధన్‌రెడ్డి అందజేశారు. మాజీ ఎంపీపీ కృష్ణయ్య, సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ సంతోషి, విండో డైరెక్టర్ పటేల్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రఘుపతి, యువజన సంఘం అధ్యక్షుడు గణేష్‌గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డుపై కంపచెట్లు తొలగించండి

అడ్డాకుల: మూసాపేట మండలంలోని వేముల నుంచి తుంకినీపూర్‌కు వెళ్లే మట్టి రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్డంతా పూర్తిగా గుంతలమయంగా మారడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరగడంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. వేముల, దాసర్‌పల్లి, చెన్నంపల్లి, నందిపేట గ్రామాల నుంచి మూసాపేటకు వచ్చే వాహనాలు చాలా వరకు ఇదే దారిలో తిరుగుతుంటాయి. రోడ్డు పక్కన ఉన్న కంపచెట్లు రోడ్డు మీదకు వాలడంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాక్టర్లు మినహా ఇతర నాలుగు చక్రాల వాహనాలు రోడ్డుపై ఎదురెదురుగా క్రాస్ చేయడానికి వీలులేకుండా కంప చెట్లే కమ్మేశాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి కంప చెట్లను తొలగించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



వేముల-తుంకినీపూర్ రోడ్డున్నున్న కంపచెట్లు

ఓవర్‌లోడ్ టిప్పర్లతో ఇబ్బందులు



బాలానగర్: మండల కేంద్రంలో ప్రతి రోజూ పదుల సంఖ్యలో టిప్పర్లు మైనింగ్ పరిశ్రమల నుంచి కంకర, డస్ట్ వంటి పలు రకాల మెటీరియల్‌తో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రోడ్లు పాడవడంతో పాటు దుమ్ముతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. డస్ట్‌తో వేగంగా వాహనాలు తీసుకెళ్తుండడంతో వెనుక వెళ్లే వాహనదారుల కళ్లలో దుమ్ము పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం లేకపోలేదన్నారు. దీంతో పాటు ఓవర్ లోడ్‌తో టిప్పర్లు వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమై పెద్ద గుంతలుగా మారుతున్నాయని వాపోయారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికై నా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.